# 4

# ప్రవచన గ్రంథము

*ప్రారంభమునకు: ప్రకటన గ్రంథాన్ని వ్యాఖ్యానించునప్పుడు క్రైస్తవులు హింసలోనున్నారని జ్ఞాపకం ఉంచుకొండి. ఒక కారణంచేత యోహాను ప్రవచన భాషనుపయోగిస్తున్నాడు. ఈ గ్రంథంలోని అలంకార భాషను అక్షరార్థంగా తీసుకోకూడదు.*

## పరిచయం

### పేరు

"ప్రకటన" గ్రంథం పేరు గ్రీకు తర్జుమాలోని మొదటి పదం *apokalupsis* ("apocalypse") నుండి వచ్చింది. కొన్నిసార్లు ఈ గ్రంథాన్ని ప్రకటన దర్శనపు భాషలోని గ్రంథం అని పిలుస్తారు. గ్రంథంలోని మొదటి వచనం "యేసు క్రీస్తు" (యోహానుది కాదు) యొక్క "ప్రకటన" ("ప్రకటనలు" కాదు) అని చెప్తుంది.

### గ్రంథకర్త మరియు కాలం

గ్రంథమే యోహానును రచయితగా చెప్తుంది. ఇతడు యేసుక్రీస్తు ప్రకటనను పొందాడు (ప్రకటన 1:1). కాబట్టి రచయితయైన యోహాను అపొస్తలుడు, ఇతడు క్రొత్త నిబంధనలో మరో నాలుగు గ్రంథాలు (యోహాను సువార్త మరియు 1, 2, 3 పత్రికలు) వ్రాశాడు.[1] యోహాను మిగతా అపొస్తలుల వలె హతసాక్షిగాకుండా సహజ మరణాన్ని పొందిన అపొస్తలుడు.

గ్రంథ కాలం ఖచ్చితంగా కాకపోగా, అనేకమంది పండితులు ఈ గ్రంథాన్ని క్రీ.శ. 95లో డొమిషియన్ అనే రోమా చక్రవర్తి కాలంలో వ్రాయబడినదని చెప్తారు. యోహాను ఈ గ్రంథాన్ని పత్మాసుద్వీపంలో నుండి (ప్రకటన 1:9) ఆసియాలోని ఏడు సంఘాలకు వ్రాస్తున్నాడు (ప్రకటన 1:4). ఆసియా అనేది చిన్నాసియా (ఇప్పుడు టర్కీ)లోని భాగం. ఇందులో ఎఫెసు కూడా ఒక భాగం (చూడండి 2; 3 అధ్యాయాలు).

### సాహిత్య శైలి

ఈ గ్రంథంలో మూడు రకాల సాహిత్యం కనబడుతుంది: బయలుపర్చబడిన సంగతులు, ప్రవచనం మరియు పత్రిక.[2]

*ప్రకటన గ్రంథం బయలుపర్చబడిన దర్శనపు సాహిత్యం గురించినది.* బయల్పర్చబడిన (అపొక్లిఫిటిక్) సాహిత్యం అంటే ఏమిటి? "బయలుపర్చబడిన" (apocalyptic) అంటే, ప్రత్యక్షపర్చబడిన, తేటతెల్లం చేయబడిన అని అర్థం. క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 200 వరకు యూదులలో ప్రాముఖ్యంగానున్న సాహిత్యం ఇది. ఈ కాలంలో యూదులకు క్రైస్తవులకు

పరిచయం ఉన్న “డజన్ల్” కొద్ది అపొక్లఫ్స్ గ్రంథాలను గురించి Gordon D. Fee and Douglas Stuart తెలియజేస్తున్నాడు.[3]

*ప్రకటన దర్శనపు సాహిత్య లక్షణాలు.* ఈ సాహిత్యం ఎలా ఉంటుంది? దీని ప్రాథమిక లక్షణాలు (1) ద్వైత (dualistic) (రెండు విరుద్ధ శక్తులను వివరించునవి, మంచి మరియు చెడు) మరియు (2) ఎస్కటాలజి (కడవరి సంఘటనలపై కేంద్రీకరించినవి) దాని రెండో లక్షణాలు (1) ఇది దర్శనములను గురించినది, (2) ఇది మెస్సీయా సంబంధమైనది, (3) ఇది దూతలు, దయ్యములకు సంబంధించినది, (4) జంతు చిహ్నములను ఉపయోగిస్తుంది, (5) సంఖ్యాశాస్త్రాన్ని ఉపయోగిస్తుంది, (6) శ్రమను గూర్చిన ప్రవచనాలకు సంబంధించినది,[4] (7) చీకటిపై వెలుగు జయాన్ని వివరిస్తుంది. Fee and Stuart ప్రత్యక్షతల సామాన్య లక్షణాలను వివరించారు:

1. ప్రకటన సాహిత్యమునకు పాత నిబంధన ప్రవచన గ్రంథాలు ప్రత్యేకించి యెహెజ్కేలు, దానియేలు, జెకర్యా, యెషయాలోని కొన్ని భాగాలు మూలం.
2. అనేక ప్రవచనాల గ్రంథాలకు భిన్నంగా, అపొక్లఫ్స్ గ్రంథాలు ఆరంభంనుండి సాహిత్య రచనలు.
3. సాధారణంగా ఈ ప్రత్యక్షత గ్రంథాలలోని విషయాలు దర్శనాలు, కలల రూపంలో ఉంటాయి. అందులోని భాష నిగూఢార్థంతో, సూచనలతో ఉంటుంది.
4. ఇందులోని చిత్రములు నిజం కంటే కల్పితములుగా ఉంటాయి.
5. అవి గ్రాంథికంలో ఉన్నాయి కాబట్టి అవి ఒక ఒరవడిలోనున్నాయి.[5]

యూదా అపొక్లఫ్స్ గ్రంథాలు కల్పినామంగలవి అని చెప్పబడ్డాయి కానీ ప్రకటన గ్రంథం కాదు. ఈ కారణంచేత Carson, Moo, మరియు Morris “ప్రకటన గ్రంథాన్ని అపొక్లఫ్స్ గ్రంథం అని పిలువకుండానున్నారు.”[6] దానియేలు గ్రంథం యెహెజ్కేలు, జెకర్యా, యెషయా గ్రంథాలలో కొన్ని భాగాలు ఈ విభాగంలో ఉన్నాయి.

*అపొక్లఫ్స్ గ్రంథాల సాహిత్యానికి కారణం.* ఈ రకమైన సాహిత్యము గురించి అడుగదగిన ప్రశ్నలలో “యోహాను దీన్ని ఎందుకు ఇలా వ్రాశాడు?” లేదా “పరిశుద్ధాత్ముడు యోహానును ప్రేరేపించి దీన్ని ఎందుకు అలా వ్రాయించాడు?” అని ఉన్నాయి. ఈ ప్రశ్నలకు అసలైన సమాధానం “ఎవరికీ తెలియదు.” అయితే ప్రకటన, దానియేలు, యెహెజ్కేలు గ్రంథాలు ఈ రకంలో వ్రాయబడుటకు రెండు కారణాలు కనబడుతుంటాయి: బయలుపర్చడం మరియు మరుగుచేయడం కొరకు. వ్యాఖ్యానంలోని “మూలం” ఎరిగిన వారికి గ్రంథకర్త ఏం చెప్పనుద్దేశించాడో అది చెప్పబడింది. ఆ “మూలం” తెలియని వారికి అది మరుగు చేయబడింది. కొంతమందికి ఇవి గ్రహింప అసాధ్యంగానున్నాయి.[7]

*ప్రవచన గ్రంథంగా ప్రకటన గ్రంథము.* ప్రకటన గ్రంథం అపొక్లఫ్స్ సాహిత్యంగా వ్రాయబడుట మాత్రమే గాకుండా, ఇది ప్రవచన గ్రంథం కూడాను (ప్రకటన 1:3; 22:18, 19). యోహాను భవిష్యత్తు మాత్రమే చెప్పడం లేదు (ప్రకటన 4:1) గాని, అతడు దేవుని సందేశాన్ని తన మొదటి పాఠకులకు అందిస్తున్నాడు.[8]

*పత్రికగా ప్రకటన గ్రంథము.* ప్రకటన గ్రంథం అపొక్లఫ్స్ సాహిత్యంగా వ్రాయబడడమే గాకుండా, ఇది ప్రవచన గ్రంథం కూడాను (ప్రకటన 1:4, 11) అది పత్రిక గ్రంథం కూడ, *పత్రికవలె* ముగిస్తూ (ప్రకటన 22:21), మరియు ఆసియాలోని ఏడు సంఘాలకు పత్రికలను

కలిగి ఉంది (చూడండి ప్రకటన 2; 3).

ప్రకటన గ్రంథ శైలిని గురించి మనం యిలా చెప్పవచ్చు, "ప్రకటన గ్రంథమును అపొక్లిప్స్ రూపంలో ఉన్న ప్రవచనంగాను, మరియు పత్రిక రూపంలో వ్రాయబడిన గ్రంథంగాను చూడవచ్చు."[9]

**వ్రాయబడిన పరిస్థితి, చర్చనీయాంశం**

ఈ గ్రంథం హింస సమయంలో వ్రాయబడింది. విశ్వాసులు తమ విశ్వాసం నిమిత్తం చనిపోతున్నారు (చూడండి ప్రకటన 6:9, 10). ప్రకటన గ్రంథ యొక్క చర్చనీయాంశం లేక మూల భావం *చివరకు – "దేవుడే గెలుస్తాడు!"*

ఈ గ్రంథం ఎవరిని ఉద్దేశించి వ్రాయబడిందో వారికి, వారి అవసరతలను ఈ సందేశం ఎలా తీర్చింది? అప్పటివారు శ్రమలు నొందుతున్నా, చెడు ఎక్కువగా ఆధిపత్యం చేస్తున్నా, అపవాది అవకాశాన్ని అందుకుంటున్నా, దేవుడు మరియు ఆయన శక్తి మాత్రమే ఆఖరికి నిలుస్తుంది. కాబట్టి క్రైస్తవులు ధైర్యం వహించాలి! దేవుని ప్రజలు విజయం పొందుతారని ఈ గ్రంథం స్పష్టం చేస్తుంది. వీరు హింసలో కూడా నమ్మకస్థులై ఉండగలిగితే, వీరు రక్షింపబడతారు. దేవుడు అంతిమంగా గెలుస్తాడని, సాతానుడు, అతని శక్తులు (గ్రంథంలోని విశ్వాసులను హింసిస్తున్నవారు) నాశనం చేయబడతారని యోహాను చెప్తున్నాడు!

**విభజన**

గ్రంథాన్ని అనేక విధాలుగా విభజించవచ్చు. గ్రంథ విభజనను రోపర్ ఏడు విషయాల్లో అందిస్తున్నాడు:

I. ఏడు సంఘాల మధ్య క్రీస్తు (1–3).
II. ఏడు ముద్రల గ్రంథం (4–7).
III. ఏడు బూరల శబ్దం (8–11).
IV. సంఘ శత్రువుల పరిచయం (12–14).
V. ఏడు ఉగ్రత పాత్రలు (15; 16).
VI. సంఘ విద్రోహుల నాశనం (17–19).
VII. ఘటసర్ప నాశనం, క్రొత్త ఆకాశం, క్రొత్త భూమి (20–22).[10]

## క్రొత్త నిబంధన ప్రవచన గ్రంథం: ప్రకటన గ్రంథమును వ్యాఖ్యానించడము

ప్రకటన గ్రంథాన్ని ఎలా వ్యాఖ్యానించాలి? దీనికి సమాధానముగా, మొదటిగా, ప్రకటన గ్రంథం వ్యాఖ్యానించబడు వివిధ విధములను చూద్దాము.

**వ్యాఖ్యానంలోని సాధారణ సిద్ధాంతాలు**

ప్రకటన గ్రంథాన్ని వ్యాఖ్యానించునప్పుడు నాలుగు ప్రాథమిక విధములు లేదా సిద్ధాంతాలను వివిధ లేఖకులు అందించారు.[11]

1. *గడిచిన కాల సిద్ధాంతం.* ఈ సిద్ధాంతం ప్రకారం "ఈ గ్రంథంలోని ఎక్కువ

సమాచారం గ్రంథం వ్రాయబడిన కాలమునకు చెందినదిగా అర్థం చేసుకోవాలి."[12] ఈ సిద్ధాంతాన్ని "సమకాలీన-చారిత్రక" వాదం అని కూడ అంటారు.[13] వ్యాఖ్యానంలో ఈ సిద్ధాంతాన్ని అనుసరించువారు. గ్రంథంలోని పెక్కు సంగతులు మెదటి శతాబ్దం చివరిలోనే నెరవేరిపోయాయని అంటుంటారు: "యోహాను వివరించిన సంగతులు, సంఘటనలు యోహాను కాలంలోనే జరిగిపోయాయి."[14] ఈ వాదాన్ని వినిపించే పండితులు ఆ గ్రంథం క్రీ.శ. 70కు ముందే వ్రాయబడిందని అంటుంటారు. ఈ వాదం ప్రకారం, ప్రకటన 21లోని విషయం పరలోకం గురించి గాకుండా సంఘం గురించి చెప్పబడిందని అంటుంటారు. ఈ గ్రంథంలో నాశనమునకు సంబంధించి వ్రాయబడిన విషయాలు క్రీ.శ. 70లో యెరూషలేము నాశనం గురించినది అని చెప్తారు. అయితే, ఇందులోనున్న సమస్య ఏమంటే, 70లో నాశనం చేయబడిన యెరూషలేము వార్త పాలస్తీనాకు బయటనున్న సంఘం కొరకు ఎలా అర్థవంతముగా ఉంటున్నదన్నదే!

2. *చరిత్రార్థ సిద్ధాంతం లేదా కొనసాగుతున్న చరిత్ర వాదం.*[15] ఈ వాదం ప్రకారం "ఇందులోని సమాచారం, సంఘ చరిత్రలోని వివిధ సంఘటనలను దర్శనాలను అనుసరించి చూసి అలాగే వీటిని అపొస్తలుల కాలంనుండి ఇప్పటివరకూ జరిగిన ఉద్యమాలు, సంఘటనలను జోడించి చెప్తారు."[16] అంటే, ప్రకటన గ్రంథం అనేది ముందు భవిష్యత్తును తెలియజేసేందుకు వ్రాయబడినదని, 5 నుండి 19 అధ్యాయాల సంగతులు గ్రంథం వ్రాసే సమయానికి భవిష్యత్ విషయాలని ఇవి ఇప్పుడు మనకు వర్తమాన విషయాలని అర్థం. ఈ విధానం ప్రకటన గ్రంథాన్ని "క్రీస్తు నుండి (వ్యాఖ్యానకర్తయొక్క) సమస్త కాలం వరకు గల సంగతులుగా" చూస్తుంది.[17] ఇది ప్రాటిస్టంటు మరియు క్రీస్తు సంఘం వారిమధ్య ప్రాచుర్యంగలది. ఇప్పటి వరకు చెప్పబడింది రోమన్ కథోలిక్ మరియు ప్రాటిస్టంట్ ఉద్యమం గురించి ముందుగానే చెప్పబడింది అని వీరు చెప్తారు.

3. *భవిష్యత్ సిద్ధాంతం.* ఈ వాదంలో, "మధ్యలోనున్న అధ్యాయాలు అంత్యకాలంలో జరుగబోవునవి అనగా క్రీస్తు వచ్చునప్పుడు జరుగునని చెప్తుంది.[18] ఈ సిద్ధాంతం ప్రకారం, "ప్రకటన 4 నుండి చివరి వరకు ఉన్న విషయాలు మానవ చరిత్ర అంతములో నెరవేరుతాయని."[19] కొన్నిసార్లు 2, 3 అధ్యాయాలు సంఘ చరిత్రలోని ఏడు కాలాలను తెలియజేస్తాయి. ప్రిమిల్లేనియులు ఈ వాదాన్ని అంగీకరిస్తారు.

4. *భావవాదులు లేక ఆత్మీయ భావం (లేదా చరిత్రత్వ విధానం).*[20] ఈ వాదం ప్రకారం ప్రకటన సాహిత్యంలోని వివరాలు "దేవుని రాజ్యానికి మరియు దుష్ట శక్తులకు మధ్య జరిగే పోరాటాన్ని సమయ విధానం లేకుండా వివరించేవి."[21] "(దీని ప్రకారం), ఇందులోని విషయాలు, సూచనలు లోకంతో దేవుని విధానాన్ని తెలియజేసేందుకు ఉద్దేశించినవి గాని, సంఘటనల వివరాలను అందించేవి కావు."[22]

ఈ నాలుగు విధానాల వ్యాఖ్యానమును గురించి రెండు విషయాలు చూద్దాము:

(1) ఈ నాలుగు వాదములు గ్రంథాన్ని వ్యాఖ్యానించడంలో ప్రయత్నిస్తున్న విధానంబట్టి అవన్ని సరిసమానంగా ప్రాముఖ్యమైనవనుకోవడం తప్పు. అన్నిటిలోనూ బలం, బలహీనతలున్నాయి, అలాగే కొన్నింటిలోని బలహీనతలు మిగతావాటిలోని వాటి కంటే తీక్షణమైనవి. (ఈ విధానాల గురించిన వివరణ ట్రూత్‌ఫర్ టుడే కామెంటులోని *ప్రకటన 1-11* రోపర్ కామెంటేలో పరిచయంలో ఇయ్యబడింది.[23])

(2) ఈ నాలుగు విధానాలు ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము యొక్క సాధ్యసాధ్యాలను పూర్తి చేయునవి కావు. ఇతర విధానాలను అనుసరించినట్లే, రెండు విధానాలను కలిపి కూడా అనుసరించవచ్చు. చారిత్రక నేపథ్య మరియు సూచన విధానాన్ని తెలిపే రోపర్ "జ్ఞానయుక్తంగా ఎంచబడు" విధానాన్ని అందిస్తానన్నాడు. మరో రూపంలో చెప్పాలంటే, ఇది "సూచనాసారా/భూతకాల" విధానం అని చెప్తారు.[24]

వ్యాఖ్యానంలో ఈ విధానాలకు తోడు, ఈ గ్రంథాన్ని అర్థం చేసుకునేందుకు వెయ్యేళ్ళ పరిపాలనను గురించిన మూడు భావములను కూడా చూద్దాము (ప్రకటన 20లో చెప్పబడిన వెయ్యేళ్ళ పరిపాలన).

**వెయ్యేళ్ళ పరిపాలన గురించి మూడు విధానములు**

1. *ముందు వెయ్యేళ్ళపరిపాలన (premillennialism).* క్రీస్తు వెయ్యేళ్ళ పాలనకు ముందే వస్తాడని, ఆయన వచ్చి భూమ్మీద తన రాజ్యమును స్థాపించి వెయ్య ఏళ్ళు పరిపాలిస్తాడని, తరువాత పరలోకం లేక నరకం ప్రారంభమవుతుందని దీన్ని నమ్మేవారు చెప్తారు. దీని ప్రకారం, ప్రకటన గ్రంథంలోని విషయాలు మొదట చదివినవారికే గాకుండా ఇప్పటి వారికి కూడా భవిష్యత్ విషయాలే! సంప్రదాయానుసారం, ఎక్కువమంది ప్రొటిస్టంటులు, ఈ వాదాన్ని నమ్ముతారు.

2. *తరువాత వెయ్యేళ్ళపరిపాలన (postmillennialism).* దీని ప్రకారం వెయ్యేళ్ళ పరిపాలన తరువాత క్రీస్తు వస్తాడు. దేవుని రాజ్యాన్ని ఈ భూమ్మీద నిర్మించడం కోసం మానవుడు ఇప్పుడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు కాబట్టి, 20వ శతాబ్దంలోనే వెయ్యేళ్ళ పరిపాలన ఆరంభమైందని కొంతమంది నమ్ముతారు. అయితే రెండు ప్రపంచ యుద్ధాలు వారి వాదనను కొట్టిపారేశాయి. వీరిలోనే కొంతమంది వెయ్యేళ్ళపాలనను "సంఘ యుగానికి" అన్వయించి సువార్తను ప్రకటించుట ద్వారా "సాతాను బంధింపబడతాడని" తద్వారా ఈ కాలంలో సువార్త ఇంకనూ వ్యాప్తిచెందుతుందని చెప్తారు. కాలం చివరిలో క్రీస్తు వస్తాడని వారి నమ్మకం.

3. *వెయ్యేళ్ళ పాలన లేమి (amillennialism).* వీరు అక్షరార్థంగా వెయ్యేళ్ళపాలన లేదని అంటారు – దీనికి బదులు, ప్రకటన 20 వెయ్యేళ్ళను మరో రకంగా చెప్ప వచ్చునంటారు. ప్రకటన గ్రంథంలో ఎక్కువగా చిహ్నాలు ఉంటాయి కాబట్టి ఈ "వెయ్యేళ్ళు" ఒక ఆత్మీయ సత్యమునకు గుర్తు అని చెప్తుంటారు.

**ప్రకటన గ్రంథాన్ని వ్యాఖ్యానించేందుకు కొన్ని సూచనలు**

వ్యాక్యభాగంలోని సాధారణ సూచనలుగాకుండా ఆ గ్రంథాల్లో, గ్రంథంలోని వాక్యభాగాన్ని వ్యాఖ్యానించేందుకు ఏమైనా సూచనలున్నాయా? ఇక్కడున్న వాటిని చూడండి.

1. *దీన్ని గ్రహించుటకు ఇది వ్రాయబడింది కాబట్టి దీన్నితప్పనిసరిగా అర్థం చేసుకోవాలి.* ఇది మనం గ్రహించుటకే వ్రాయబడింది. "ఈ ప్రవచనవాక్యములు చదువువాడును, వాటిని విని ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు" (1:3). ఇది కార్యరూపం దాల్చాలి. ఎందుకంటే, "... ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారు ధన్యులు" (1:3). ఈ గ్రంథంలోని అనేక వచనములు నమ్మకత్వం, ఓర్పు గురించి చెప్తున్నాయి

(చూడండి ప్రకటన 2:10; 12:17; 13:10; 14:4, 5, 12; 21:7, 8). ఇందులోని సత్యములు ఏడు సంఘాలవారికే అన్వయించబడతాయి. ఈ ఏడు సంఘాలకు వ్రాయబడిన హెచ్చరికను బట్టి ఒక ముక్తాయింపును ఇవ్వవచ్చు, "చెవిగలవాడు వినునుగాక" (చూడండి ప్రకటన 2; 3).[25] కాబట్టి ప్రకటన గ్రంథాన్ని మనం అర్థం చేసుకోవాలి. అంతేగాకుండా కొంతవరకు అందులోని పాఠాన్ని మనం గైకొని లోబడాలి.

2. *ఏడు సంఘాలు అప్పటికి ఉనికిలో ఉన్నాయి కాబట్టి ఆత్మ ఆ సంఘాలకు చెప్పు మాటలను అక్షరార్థముగా తీసుకోవాలి.* ఈ ఏడు సంఘాలు ఎన్నుకోబడడానికి ఒక ప్రత్యేక కారణం కనబడుతుంది – ఆ కాలంలోని ఇతర సంఘాల లక్షణాలను అవి ప్రతిబింబించడం ఒక కారణం కావచ్చు.

3. *ఈ గ్రంథాన్ని మొదటిగా అందుకున్న వారికి ఈ గ్రంథంలోని కొన్ని విషయాలైనా భవిష్యత్తుకు సంబంధించినవి.* (చూడండి ప్రకటన 1:19; 4:1.) కాబట్టి ఈ గ్రంథంలోని విషయాలు దీన్ని మొదటిగా అందుకున్నవారికి భూత కాల విషయాలని చెప్పే ఏ వ్యాఖ్యానాన్నైనా తిరస్కరించండి.

4. *ఈ గ్రంథంలోని దర్శనాలను చక్కగా వివరించాలంటే, యోహాను చూపిన ఆ దర్శనాలను మనము "చూడాలి." ఈ గ్రంథం దర్శనసారమైనది.* ఇందులో చిత్రాలున్నాయి. మనం వీటిని చూసి, అనుభూతి చెందినవే వీటిని అర్థంచేసుకోలేము.

5. *గ్రంథంలోని ఎక్కువ విషయాలు అలంకారమైనవి అవి రూపకాలంకార భాషలోనున్నాయి.* ఇది సత్యమే. ఎందుకంటే, గ్రంథంలో అనేక చోట్ల, "ఇది దాన్ని సూచిస్తుంది" అని చెప్పబడింది (చూడండి ప్రకటన 1:20 మరియు 5:8). గ్రంథంలోని చిహ్నాల అర్థాన్ని మనం ఎరిగియుంటే, ఈ గ్రంథాన్ని మనం గ్రహించినట్టే![26]

6. *ఈ గ్రంథంలో మనకు మర్మంగా అనిపిస్తున్న విషయం మొదటి పాఠకులకు మర్మంగా యుండియుండలేదు.* యోహాను చెప్పిన ఈ దర్శనాలను గ్రహించేందుకు వారికి "తాళములు" ఇయ్యబడ్డాయి. అవి ఇప్పుడు మనకు లేవు, ఇది మర్మయుక్త గ్రంథం, ఇప్పటివారికి ఇది గూఢకథవలె ఉంది. అయితే మొదటి పాఠకులైన మొదటి శతాబ్దపువారికి ఇది అలా యుండి యుండదు"[27] అని Everett F. Harrison చెప్తున్నారు.

7. *గ్రంథంలోని దర్శనముల విషయంలో, ఇందులోని ప్రతి వివరం ప్రాముఖ్యమైనది లేదా అర్థంగలది అని చెప్పలేము.* Fee and Stuart యిలా చెప్తున్నారు:

> దర్శనాలన్నిటిని దృష్టాంతములుగా ఎంచ వీలులేదు. ఈ విషయంలో అవి ఉపమానాలవంటివి. దర్శనాలు ఒక విషయాన్ని చెప్ప ప్రయత్నిస్తున్నాయి. అందులోని విషయాలు (1) నాటకీయబంధమైనవే (6:12–14) లేదా (2) ఆ దర్శనమునకు మరింత సమాచారానిచ్చేవి. తద్వారా పాఠకులు అందులోని విషయాన్ని తప్పుగా చూడరు (9:7–11).[28]

దర్శనాలను మనం స్థూలంగా వ్యాఖ్యానించాలి. ఈ దర్శనం నుండి ప్రభువు ఏం చెప్తున్నారు? దర్శనంలోని విషయాలన్ని ప్రాముఖ్యం కాదు.

8. *గ్రంథంలోని దర్శనాలు, చిహ్నాలను అర్థంచేసుకునేందుకు గ్రంథకర్త మరియు పాఠకుల చారిత్రక సందర్భమును ఆలోచించాలి.* సందర్భం ఏమిటి?

*ప్రకటన గ్రంథంలో పాత నిబంధన తరచుగా ఉదహరించబడింది.* ఆ ఉదహరించబడిన

విషయాలను పరిశీలించాలి, ఆ పదాలు అదే విషయాలను చూచించవు అని గుర్తించండి. ప్రకటన గ్రంథంలో వాడబడిన పాత నిబంధన పదాలు లేదా చిహ్నాలు గుర్తింపును గాక, సామ్యతనే యిస్తున్నాయి.

*గ్రంథంలో ఒక "చిహ్నాల లోకం" ఉంది.* అన్ని అపొక్లిఫ్సి గ్రంథాల్లోనూ ఇది కనబడుతుంది. మరోమాటలో చెప్పాలంటే సాధారణంగా చిన్న చిన్న సమాజాలలో ప్రత్యేకించి సంఘంలో, కొన్ని పదాలు లేదా గుర్తులు మరో విషయాన్ని సూచిస్తుంటారు. ఆ చిహ్నాలు అర్థం కోసం అప్రమాణిక "అపొక్లఫిట్క్ సాహిత్యం" కొంత ఉపకరించవచ్చు.

*చారిత్రక సందర్భాలను పరిశీలించాలి.* ఉదాహరణకు, గ్రంథం హింస ఎక్కువగానున్న కాలంలో వ్రాయబడిందని గుర్తించడం, గుర్తించదగ్గ విషయం. అలాగే మొదటి శతాబ్దంలో రోమీయులు పాలన చేశారన్న విషయం కూడ గ్రంథ చిహ్నాలను గుర్తించడానికి ఉపకరించే విషయం.

9. *గ్రంథంలోని ఏదైనా వాక్యభాగాన్ని వ్యాఖ్యానించాలంటే, ఆ వాక్య భాగం గ్రంథ నిర్మాణంలో ఎక్కువ సరిపోతుందో చూడడం కూడ అవసరం.* ఈ గ్రంథం జాగ్రత్తగా కూర్చబడింది. కాబట్టి ఆ వాక్యం ఎక్కడ నిర్మితమైందన్న విషయం ప్రాధాన్యమైంది.[29]

10. *ప్రకటన గ్రంథంలోని వివరాలు గ్రహింప కష్టసాధ్యం కానీ గ్రంథ సందేశాన్ని గ్రహించడం మాత్రం సులభం.* ఎవరైనా గ్రంథాన్ని ఒకేసారి చదువగలిగితే, గ్రంథం యొక్క ప్రాథమిక ఏక సందేశం లభ్యమవుతుంది. ఆ సందేశం ఏమిటి? క్రైస్తవులు హింసింపబడుతున్న సమయంలో ఇది వ్రాయబడిందన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు. *ఈ గ్రంథం యొక్క ఉద్దేశం ఇదే – చివరకు దేవుడే గెలుస్తాడు.* గ్రంథంలో కొన్నిచోట్ల దేవుడు గెలిపొందుతున్నట్లు కనబడదు. కానీ చివరకు, ఆయనే విజయుడవుతాడు. అలాగే ఆయనవైపుననున్నవారు, ఆయనకు నమ్మకస్థులైయున్నవారు గెలుస్తారు.[30]

11. *మొదటి పాఠకులకు ఆ అర్థాన్ని ఇవ్వలేని విధంగా గ్రంథం వ్యాఖ్యానించబడకూడదు.* జరుగుతున్న చరిత్ర విధానం మరియు భవిష్యత్ విధానాలు ఈ నియమాన్ని అతిక్రమిస్తున్నట్లుగా కనబడుతుంది. ఒకవేళ ఈ రెండు విధానాలు సరైనవే అయితే, ఈ గ్రంథం మొదటి పాఠకులకు ఏ అర్థాన్ని ఇచ్చియుండేది కాదు.

12. *అలంకార భాషను అక్షరార్థ భాషగా వ్యాఖ్యానించకూడదు.* బైబిల్లోని ఇతర గ్రంథాలను చూసినట్లుగా గాకుండా ఈ గ్రంథాన్ని విభిన్నంగా చూడాలి. ఇందులోని సాధారణ నియమం ఇది: ఒక వాక్యభాగాన్ని వ్యాఖ్యానించునప్పుడు, అందులో అలంకార భాష వాడబడిందనుటకు ఒక ప్రత్యేక కారణం ఉంటేనే తప్ప మిగతా అన్ని సమయాల్లో వాక్యభాగాన్ని అక్షరార్థంగానే తీసుకోవాలి. ప్రకటన విషయంలో ఈ నియమం విరుద్ధంగా ఉంటుంది. ప్రకటన విషయంలో నియమం ఇది: ప్రకటన గ్రంథంలోని ఒక వాక్యభాగాన్ని వ్యాఖ్యానించునప్పుడు, దానిని అక్షరార్థముగా తీసుకొనుటకు ప్రత్యేక కారణం యుంటేనే తప్ప మిగతా అన్ని సమయాల్లో వాక్యాన్ని అలంకార అర్థాన్ని ఇచ్చునట్లు వ్యాఖ్యానించాలి.[31] అనేక సందర్భాల్లో అలంకార అర్థాన్ని అక్షరార్థంగా తీసుకుంటారు. ప్రకటన 7 మరియు 14లోని వాక్యం బట్టి 144,000 ఆత్మలు రక్షింపబడతాయని చెప్తుంటారు.

13. *సాధారణంగా చూస్తే, స్పష్టమైన వాక్యమును వ్యాఖ్యానించుటకు అస్పష్టత లేదా కష్టసాధ్య వాక్యమును ఉపయోగించకూడదు.* "అలంకార రూపంలోనున్న వాక్యాన్ని

ఉపయోగించి స్పష్టమైన వాక్యమును ఎన్నడూ వ్యాఖ్యానించకూడదు" అని రోపర్ చెప్తున్నాడు.[32] వాక్యం మరోచోట స్పష్టంగా ఉండగా, వాటి విషయంలో ప్రకటన విరుద్ధంగా చెప్పదు.

**ముగింపు**

మర్మయుక్తంగా, గ్రహింపకష్టంగానున్న ఈ గ్రంథం ఈనాటి క్రైస్తవులకు ఉపయుక్తంగా ఉంటుందా? అవును! ఈ గ్రంథం తన మొదటి పాఠకులకే గాక దాన్ని చదువు వారందరికీ ఉపయుక్తంగానుంటుంది. ఒకవేళ ఈ గ్రంథం రహస్య కథల గ్రంథంగానే ఉంటే దేవుడు ఈ గ్రంథాన్ని మనకోసం ఉద్దేశించేవాడే కాదు, ప్రకటన గ్రంథ సందేశాన్ని మనం ఎలా అన్వయించవచ్చు?

*మొదటిగా, ఇది మనకు ఆదరణ, ప్రోత్సాహాన్నిస్తుంది.* మొదటి పాఠకులకు ఉపకరించినట్లే ఇది మనకూ ఉపకరిస్తుంది. వారు అనుభవించినంతగా మనం హింసను పొందకపోవచ్చుగాని, మనం ఇప్పటికి దుష్టశక్తుల చేత ఆవరింపబడియున్నాము. దీన్ని గుర్తించినప్పుడు, అంతిమంగా దేవుడే జయాన్ని పొందుతాడని మనం గుర్తించాలి.

*రెండవదిగా, మనమున్న పరిస్థితులు ఎలా ఉన్నాగాని, మనం నమ్మకస్థులమైయుండవలెనని ఇది ప్రోత్సహిస్తుంది.* ఆదిమ సంఘంలోనివారు ప్రమాదంలోనున్నాగాని, వారు నమ్మకంగా ఉండడానికే ప్రోత్సహించబడ్డారు. అనేకమంది నమ్మకస్థులై మిగిలిపోయారు. మనకున్న సమస్యలు మనల్ను దేవునినుండి దూరం కావడానికి కారణం కాకూడదు. అలాగాక "మరణంవరకు నమ్మకస్థులమైయుంటే" (ప్రకటన 2:10) మనం జయం పొందుతామని గుర్తుంచుకోవాలి.

ఈ గ్రంథం అందిస్తున్న సమాచారాన్నంత మనం గ్రహించగలిగితే, ఇందులోని సత్యమును మనం గ్రహించగలము: "ఈ ప్రవచనవాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు" (ప్రకటన 1:3).

---

సూచనలు

[1]ఈ గ్రంథాన్ని అపొస్తలుడైన యోహాను వ్రాసినట్లు కనబడదు కానీ ప్రకటన 1:1, 9లో స్పష్టమవుతుంది. కొంతమంది యోహాను వేరేవాడని చెప్తారు. అయితే పారంపర్యాచారం ప్రకారం ఎక్కువమంది అపొస్తలుడైన యోహానే దీన్ని వ్రాశాడని చెప్తారు. [2]D. A. Carson, Douglas J. Moo, and Leon Morris, *An Introduction to the New Testament* (Grand Rapids, Mich.: Zondervan, Publishing House, 1992), 478; Gordon D. Fee and Douglas Staurt, *How to Read the Bible for All Its Worth* (Grand Rapids, Mich.: Zondervan 2003), 250. [3]Fee and Stuart, 251. [4]M. Rist, "Apocoalypticism," *Interpreter's Dictionary of the Bible* (Nashville: Abingdon Press, 1962), (1:157-61) నుండి తీసుకోబడింది. ఇందులో చర్చించబడిన మరో రెండు లక్షణాలు "pseudonymity" (గ్రంథకర్తకాకుండ మరో పేరుతో వ్రాయడం) మరియు "astral influences" (భౌతికంగాకుండా ఆధ్యాత్మిక లోకానికి వర్తించడం). అపొక్లిఫిట్క్ సాహిత్యం చీకటిపై వెలుగు విజయం సాధిస్తుందని Rist చెప్పలేదు. [5]Fee and Stuart, 251-52. [6]Carson, Moo, and Morris, 479. Fee and Stuart ప్రకారం "ఇది మరే పేరుతో శ్రమపడలేదు కాబట్టి ఇది ఒక ప్రత్యేక గ్రంథం (Fee and Stuart, 252). [7]మరిన్ని కారణాల నిమిత్తం చూడండి David L. Roper, *Revelation 1-11,* Truth for Today Commentary series (Searcy, Ark.: Resource Publications, 2002), 20. [8]ప్రకటన గ్రంథం ప్రవచనం అన్న చరిత్రకోసం చూడండి. Fee and Stuart, 251-53. [9]Carson, Moo, and Morris, 479. [10]Roper, 56.

[11]Everett, F. Harrison, *Introduction to the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B.

Eerdmans Publishing Co., 1971), 462-65; Carson, Moo, and Morris, 482-83. మరిన్ని పట్టికలకోసం చూడండి. H. Wayne House, *Chronological and Background Charts of the New Testament* (Grand Rapids, Mich.: Zondervan, 1981), 145. [12]Harrison, 463. [13]Carson, Moo, and Morris, 482. [14]Ibid. [15]దీన్ని "కాలక్రమ విధానం" మరియు "చరిత్ర అను క్రమవిధానం" అని కూడ అంటాడు (Roper, 20). [16]Harrison, 463. [17]Carson, Moo, and Morris, 482. [18]Harrison, 463. ఈ పదాన్ని నమ్మువారు 4 నుండి 19 అధ్యాయాలు రాకడ మరియు క్రీస్తు ఈ లోకంలో వెయ్యేళ్ళపరిపాలన జరిగించు కాలం మధ్యలో ఏడు యేళ్ళే కాలాన్ని సూచిస్తున్నామని నమ్ముతారు. [19]Carson, Moo, and Morris, 482-83. ఈ గ్రంథకర్తలు భవిష్యద్ విధానాన్ని అనుసరిస్తారు. [20]Roper దీన్ని "చిహ్న విధానం" అని పిలుస్తున్నాడు. ఇక్కడ ఇయ్యబడిన పేర్లకు తోడు, ఇది "నాటకీయ విధానం" "ప్రవచన సూత్ర విధానం" మరియు "అకాల విధానం" అని పిలువబడింది (Roper, 24).

[21]Harrison, 464. [22]Carson, Moo, and Morris, 483. [23]Roper, 13-27. [24]Ibid., 25-26. [25]ఇవి గ్రంథమును చదువువారికి ఉద్దేశించినవి కాని ఆదిమ పాఠకులు కాకపోవచ్చు [26]యోహానే ఈ చిత్రాలను వ్యాఖ్యానిస్తే, వీటిని అర్థంచేసుకునేందుకు ఉపకరించేవి (Fee and Stuart, 255). [27]Harrison, 460. [28]Fee and Stuart, 256. [29]గ్రంథ నిర్మాణం కోసం చూడండి. Fee and Stuart, 259-61, House, 146-47. [30]Roper కూడా ఇలాగు చెప్తున్నాడు. నాలుగు విధానాలను చూసిన తరువాత, "మనం చూసిన వాటినిబట్టి చివరిగా ఒకటి చెప్పవచ్చు. ఆశ్చర్యకరంగా ఈ నాల్గింటికి ముగింపు ఒకటే! వీటన్నిటి తరువాత, మనం దేవునికి నమ్మకస్థులైయుంటే, మనం గెలుస్తాము. మీ పూర్తి బలముతో సత్యమునే ఆశ్రయించండి (Roper, 27).

[31]Ray Summers, *Worthy is the Lamb* (Nashville: Broadman Press, 1951), 48. [32]Roper, 32.